# ఏపీపీఎస్సీ గ్రూప్-2 స్క్రీనింగ్ టెస్ట్ మోడల్ పేపర్

**సమయం: 2 గంటల 30 నిమిషాలు** **మొత్తం ప్రశ్నలు: 150** **గరిష్ఠ మార్కులు: 150**

**1.** అమెరికా అంతరిక్ష సంస్థ 2016, జనవరి 11న వివిధ నక్షత్రాల్లో 100 ఏలియన్ గ్రహాలను ఏ వాహక నౌక ద్వారా గుర్తించింది?

1) చంద్ర 2) గెలీలియో క్రాఫ్ట్

3) కెప్లర్ స్పేస్ క్రాఫ్ట్ 4) న్యూటన్ స్పేస్ క్రాఫ్ట్

**2.** కిందివాటిలో సరికానిది ఏది?

1) సీబీడీటీ కొత్త ఛైర్మన్‌గా అతులేష్ జిందాల్ నియమితులయ్యారు.

2) 46వ ఆర్థిక సదస్సు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగింది.

3) ఉపాధ్యాయ గ్రామీణా జ్యోతి యోజన ద్వారా ఎస్సీ, ఎస్టీలకు రూ.125 కే విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నారు.

4) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్‌గా కారెం శివాజీ నియమితులయ్యారు.

**3.** 2016, జనవరి 15న ముంబయిలో జరిగిన 61వ ఫిలింఫేర్ అవార్డుల కార్యక్రమంలో ఉత్తమ చిత్రం అవార్డు గెలుచుకున్న చిత్రం-

1) బాహుబలి 2) పీకూ

3) బాజీరావ్ మస్తానీ 4) తను వెడ్స్ మను

**4.** C = 100, L = 50, X = 10 అయితే C + L + X = ? అనే సమస్యకు విద్యార్థి 160 అనే సమాధానం పొందాడు. అయితే సమాధానాన్ని పొందడానికి సహాయపడిన భాగమేది?

1) మనసు 2) కలం

3) వెన్నెముక 4) మస్తిష్కం

**5.** ఆర్‌బీఐ (రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా) గవర్నరు పదవీకాలం ఎన్నేళ్లు?

1) 3 2) 4

3) 5 4) రాష్ట్రపతి విశ్వాసం ఉన్నంత వరకు

**6.** భారత్ మొదటి సోలార్ మిషన్ ఆదిత్య – ఎల్1ను పంపాలని ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటించింది. అయితే దీన్ని ఏ వాహక నౌక ద్వారా పంపుతారు?

1) PSLV – XL 2) PSLV–C–40

3) PSLV – XM 4) PSLV–C–51

**7.** 2016, ఫిబ్రవరి 6న ఏ దేశంలో భూకంపం వచ్చిన కారణంగా 40 మంది మరణించారు? (రిక్టర్ స్కేలుపై భూకంపం తీవ్రత 6.5గా నమోదైంది.)

1) హాంకాంగ్ 2) నేపాల్ 3) తైవాన్ 4) ఇటలీ

**8.** మొబైల్ మెసేజింగ్ యాప్ – వాట్సప్ ప్రపంచవ్యాప్త వినియోగదారుల సంఖ్య 100 కోట్లు దాటింది. ఫిబ్రవరి 2 నాటికి వాట్సాప్‌లో 100 కోట్ల గ్రూపులున్నాయని పేర్కొంది. అతి ఎక్కువ వాట్సాప్ గ్రూపులున్న దేశాల్లో భారత్ స్థానం ఎంత?

1) 1 2) 2 3) 3 4) 4

**9.** 2016, ఫిబ్రవరిలో అమెరికా ఎఫ్ – 16 యుద్ధ విమానాలను ఏ దేశానికి విక్రయించాలని నిర్ణయించుకుంది?

1) భారత్ 2) చైనా 3) పాకిస్థాన్ 4) ఫ్రాన్స్

**10.** ఇటీవల 2016, ఫిబ్రవరిలో సియాచిన్‌లో మంచు దిబ్బల్లో కూరుకుపోయి 10 మంది మరణించారు. అయితే సియాచిన్ గురించి కిందివాటిలో సరికానిది ఏది?

1) ఇది ప్రపంచంలో అత్యంత ఎత్తులో ఉన్న యుద్ధ భూమి.

2) ఇది భారత్ – చైనాల మధ్య ఉంది.

3) సియాచిన్ అంటే టిబెటిన్ భాషలో గులాబీల వనం అని అర్థం.

4) 1984లో ఆపరేషన్ మేఘదూత్ పేరుతో ఆ ప్రాంతంపై భారత్ నియంత్రణ సాధించింది.

**11.** 2016లో తూర్పు నౌకాదళంలో విశాఖకు చేరిన INS 'కద్మత్'కు ఆ పేరును ఏ దీవుల సమూహం నుంచి స్వీకరించారు?

1) లక్ష్యదీవ్ 2) అండమాన్ 3) నికోబార్ 4) మాల్దీవులు

**12.** ఇటీవల 2016, మార్చి 8న ఏ దేశం అమెరికా ఆంక్షలు లెక్కచేయకుండా 'ద పవర్ ఆఫ్ వెలాయత్' పేరుతో బాలిస్టిక్ క్షిపణులను పరీక్షించింది?

1) ఇరాన్ 2) ఉత్తర కొరియా 3) దక్షిణ కొరియా 4) ఇజ్రాయెల్

**13.** 2016, మార్చి 8న ఏ దేశంలో సంపూర్ణ సూర్యగ్రహణం కనిపించింది?

1) ఇండోనేసియా 2) భారత్ 3) థాయిలాండ్ 4) ఆస్ట్రేలియా

**14.** న్యూజిలాండ్ క్రికెట్ మాజీ కెప్టెన్ మార్టిన్ డేవిడ్ క్రో క్యాన్సర్ వ్యాధితో 2016, మార్చి 3న ఎక్కడ మరణించారు?

1) వెల్లింగ్‌టన్ 2) క్రైస్ట్‌చర్చ్ 3) ఆక్లాండ్ 4) హాబర్ట్

**15.** ఈ – వ్యర్థాల నుంచి బంగారాన్ని తీసే పద్ధతుల్లో హైడ్రోమెటలర్జీ ఒకటి. దీనిలో కింది ఏ ఆమ్లాన్ని ఉపయోగిస్తారు?

1) $HNO_3$ 2) $HCl$ 3) $H_2SO_4$ 4) $HNO_3$, $HCl$

**16.** డంకన్ అండ్ డ్రైవ్ కేసులో చోదకుడు (డ్రైవర్) తీసుకున్న మద్యంలో ఏ రసాయనం ఉండటం వల్ల పోలీసులకు పట్టుబడతాడు?

1) పొటాషియం డైక్రోమేట్ 2) ఫినాల్ ఫార్మాల్డిహైడ్ 3) ఆగ్జాలిక్ ఆమ్లం 4) సిట్రనెల్లాల్

**17.** 2016, ఏప్రిల్‌లో ప్రముఖ ఆంగ్ల కవి విలియం షేక్‌స్పియర్ 400వ వర్ధంతిని లండన్‌లో ఘనంగా జరిపారు. దీనికి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా హాజరయ్యారు. అయితే కిందివాటిలో ఏది షేక్‌స్పియర్ రచన కాదు?

1) ఫస్ట్ ఫోలియో 2) యాజ్ యు లైకిట్ 3) మ్యాక్ బెత్ 4) యులిసిస్

**18.** భారత్ ఇటీవల అభివృద్ధిపరిచిన సూపర్ కంప్యూటర్ 'పరమ్ – కాంచన గంగా'ను ఏ సంస్థ రూపొందించింది?

1) IIT ముంబయి 2) TCS పుణె 3) IIS బెంగళూరు 4) NIT సిక్కిం

**19.** సబ్‌మెరైన్‌ల నుంచి (జలాంతర్గామి) ప్రయోగించే బాలిస్టిక్ క్షిపణి "K – 4"ను ఇటీవల ఏ యుద్ధనౌక నుంచి పరీక్షించారు?

1) INS సంధ్యా నాయక్ 2) INS శౌర్య

3) INS అరిహంత్ 4) INS సింధుశ్రీ

**20.** ISRO భారత నావిగేషన్ వ్యవస్థ "GAGAN"లో భాగంగా INRSS – 1G చివరి ఉపగ్రహాన్ని ఏ రోజు కక్ష్యలోకి పంపింది?

1) 2016, ఏప్రిల్ 28 2) 2016, ఏప్రిల్ 22 3) 2016, ఏప్రిల్ 21 4) 2016, ఏప్రిల్ 8

**21.** ప్రపంచంలో 'మిలీనియం టెక్నాలజీ' ప్రైజ్ పొందిన మొదటి మహిళ ఎవరు?

1) ఫ్రాన్సెస్ అర్నాల్డ్ 2) మేరీ క్యూరీ 3) మారియా గోపర్ట్ 4) జేమ్స్ ఎరిక్‌సన్

**22.** జర్మన్ సిల్వర్ కిందివాటిలో దేని మిశ్రమం?

1) రాగి, తగరం, జింక్ 2) రాగి, అల్యూమినియం, జింక్

3) రాగి, నికెల్, తగరం 4) రాగి, జింక్, నికెల్

**23.** విలువైన రాళ్ల ద్రవ్యరాశిని కొలవడానికి క్యారెట్ అనే ప్రమాణాన్ని ఉపయోగిస్తారు. క్యారెట్ అంటే ఎన్ని గ్రాములు?

1) 0.2 2) 0.4 3) 0.8 4) 0.6

**24.** కల్తీ కల్లులో నురగ ఎక్కువ రావడానికి దేన్ని కలుపుతారు?

1) సిలికాజెల్ 2) సిలీనియం డయాక్సైడ్ 3) ఎసిటిక్ ఎన్‌హైడ్రేడ్ 4) క్లోరల్ హైడ్రేడ్

**25.** సిగరెట్ పొగలో ఉండే రేడియో ధార్మిక మూలకం-

1) రేడియం 2) థోరియం 3) కాలిఫోర్నియం 4) పోలోనియం

**26.** ప్రపంచంలో మొదటి ఎలక్ట్రిక్ రోడ్‌ను జాతికి అంకితం చేసిన దేశం?

1) స్వీడన్ 2) నార్వే 3) ఫిన్లాండ్ 4) డెన్మార్క్

**27.** కొత్త పౌర విమానయాన విధానానికి కేంద్ర మంత్రివర్గం 2016, జూన్ 15న ఆమోదం తెలిపింది. 2022లోగా భారత్‌ను ప్రపంచంలో 3వ అతిపెద్ద పౌర విమానయాన మార్కెట్‌గా తీర్చిదిద్దడం దీని లక్ష్యం. అయితే ప్రస్తుతం భారత్ ఈ రంగంలో ఎన్నో స్థానంలో ఉంది?

1) 6వ 2) 9వ 3) 12వ 4) 15వ

**28.** భారతదేశం, ప్రపంచానికి సంబంధించి 2016, జూన్‌లో జరిగిన సంఘటనల ఆధారంగా కిందివాటిని జతపరచండి.

1. నరేంద్ర మోదీ ఎ) మెక్సికో

2. ప్రణబ్ ముఖర్జీ బి) ఫిలిప్పీన్స్

3. గుడ్ని జోహాన్సన్ సి) ఘనా

4. రొడ్రిగో డ్యూటెర్టె డి) ఐస్‌లాండ్

1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి 2) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి

3) 1–ఎ, 2–సి, 3–డి, 4–బి 4) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ

**29.** 2016, జూన్‌లో ప్రకటించిన కొత్త విధానం ప్రకారం ఔషధ రంగంలో నేరుగా విదేశీ పెట్టుబడులను ఎంత శాతం వరకు అనుమతించారు?

1) 74% 2) 49% 3) 49% – 100% 4) 51%

**30.** జెనీవాకు చెందిన ప్రపంచ ఆర్థిక నివేదిక రూపొందించిన మానవ వనరుల సూచీలో భారత్‌కు 105వ స్థానం దక్కింది. ఈ సూచీని 2016, జూన్ 28న ఎక్కడ విడుదల చేశారు?

1) అమెరికా 2) రష్యా 3) చైనా 4) స్విట్జర్లాండ్

**31.** 2016, జులై 26న సోలార్ ఇంపల్స్ – 2 ప్రపంచ యాత్ర పూర్తిచేసిన సౌర విమానం ఏ దేశానికి చెందింది?

1) సింగపూర్ 2) చైనా 3) స్విట్జర్లాండ్ 4) అమెరికా

**32.** వాట్సప్‌ను ఎవరు కనుక్కున్నారు?

1) మార్క్ జుకర్ బర్గ్ 2) జాక్ డోర్స్ 3) జాన్ కౌం 4) మార్క్ ఆండ్రిన్

**33.** కనీసం 70 శాతం ఆవాసాన్ని కోల్పోయి 1500 ఎండమిక్ ఆవృత బీజ జాతులున్న భౌగోళిక ప్రాంతాలను ఏమంటారు?

1) బయోమ్ 2) అభయారణ్యం

3) బయోస్ఫియర్ రిజర్వు 4) బయోడైవర్సిటీ హాట్‌స్పాట్

**34.** పెట్రోల్‌కు దేన్ని కలపడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని నివారించవచ్చు?

1) మిథైల్ ఎస్టర్ 2) ఇథైల్ ఎస్టర్ 3) ఇథనాల్ 4) మిథనాల్

**35.** ఎల్‌సీడీ మానిటర్ల వ్యర్థ రీసైక్లింగ్ ద్వారా అధిక మొత్తంలో లభించే లోహం ఏది?

1) బంగారం 2) వెండి 3) కోబాల్ట్ 4) నియోడైమియం

**36.** కిందివారిలో 2015 సంవత్సరానికి UNO దక్షిణ భారత బ్రాండ్ అంబాసిడర్‌గా ఎవరు నియమితులయ్యారు?

1) సానియా మీర్జా 2) ఫర్హాన్ అక్తర్

3) ఐశ్వర్య రాయ్ బచ్చన్ 4) కున్వర్ భాయ్

**37.** కృష్ణా నది పుష్కరాలు 2016, ఆగస్టు 12న ప్రారంభమై 23న ముగిశాయి. బృహస్పతి కన్యారాశిలోకి ప్రవేశించేటప్పుడు ఈ పుష్కరాలు జరుగుతాయి. అయితే ఏపీ ప్రభుత్వం ముగింపు ఉత్సవాలను అధికారికంగా ఎక్కడ నిర్వహించింది?

1) పద్మావతి ఘాట్ 2) దుర్గా ఘాట్ 3) ఫెర్రీ ఘాట్ 4) పున్నమి ఘాట్

**38.** ఇంతవరకు ఒలింపిక్ క్రీడలు నిర్వహించని ఖండం ఏది?

1) దక్షిణ అమెరికా 2) ఆస్ట్రేలియా 3) ఆసియా 4) ఆఫ్రికా

**39.** 2017, జనవరిలో 104వ జాతీయ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలు ఎక్కడ జరిగాయి?

1) చెన్నై 2) అహ్మదాబాద్ 3) తిరుపతి 4) బెంగుళూరు

**40.** కిందివాటిలో 'విశ్వ ధాన్యపు పంట' అని దేన్ని అంటారు?

1) వరి 2) గోధుమ 3) మొక్కజొన్న 4) జొన్న

**41.** కాయినేజ్ లోహాలు అని వేటిని అంటారు?

1) బంగారం, ప్లాటినం, వెండి 2) బంగారం, ప్లాటినం, సీసం

3) బంగారం, వెండి, రాగి 4) బంగారం, రాగి, ప్లాటినం

**42.** 2016, సెప్టెంబరు గ్రామీణ పారిశుద్ధ్య పరిస్థితులపై జాతీయ శాంపిల్ సర్వే (NSSO)లోని అంశాల ఆధారంగా కింది వాటిని జతపరచండి.

| | |
|---|---|
| 1. ఝార్ఖండ్ | ఎ. 16 |
| 2. సిక్కిం | బి. 14 |
| 3. ఆంధ్రప్రదేశ్ | సి. 1 |
| 4. గుజరాత్ | డి. చివరి స్థాయి |

1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి 2) 1–డి, 2–ఎ, 3–సి, 4–బి

3) 1–డి, 2–సి, 3–ఎ, 4–బి 4) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ

**43.** 2016, సెప్టెంబరులో ఆంధ్రప్రదేశ్‌లో దోమలపై దండయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయితే దోమల నియంత్రణ మందు చల్లడాన్ని ఏమంటారు?

1) ఫార్మింగ్ 2) ఏరింగ్ 3) ర్యాపింగ్ 4) ఫాగింగ్

**44.** 2016, సెప్టెంబరులో భోపాల్ (మధ్యప్రదేశ్) కు చెందిన ముస్కాన్ అహిర్వార్‌కి నీతి ఆయోగ్, 'థాట్ లీడర్' అవార్డు లభించింది. దీనికి సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

ఎ) సాక్షి మాలిక్ చేతులు మీదుగా ఈ అవార్డు అందుకుంది.

బి) భోపాల్‌లోని దుర్గానగర్ అనే మురికివాడలోని పేద విద్యార్థులకు స్వచ్ఛ భారత్ గురించి అవగాహన కల్పిస్తుంది.

1) ఎ, బి 2) ఎ మాత్రమే

3) బి మాత్రమే 4) ఎ, బి రెండూ సరైనవీ

**45.** 2016, సెప్టెంబరులో 24న ఆర్‌బీఐ గవర్నరుగా ఉర్జిత్ పటేల్ నియమితులయ్యారు. ఆయన, ఆర్‌బీఐ గురించి కిందివాటిలో నిజం కానిది?

ఎ) ఉర్జిత్ గుజరాతీ అయినప్పటికీ కెన్యాలో పెరిగారు.

బి) 'ఇన్‌ఫ్లేషన్ వారియర్' అనే పేరు ఉంది.

సి) ఆర్‌బీఐ గవర్నరు పదవీ కాలం నాలుగేళ్లు.

డి) ఆర్‌బీఐ ప్రధాన కార్యాలయం న్యూదిల్లీలో ఉంది.

1) ఎ, బి　　2) బి, సి　　3) సి, డి　　4) ఎ, డి

**46.** ప్రపంచ వ్యాప్తంగా 27 దేశాలకు చెందిన 150 కంపెనీలు పాల్గొనే అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనను రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ ఏ నగరంలో ప్రారంభించారు?

1) దిల్లీ　　2) విశాఖపట్నం　　3) హైదరాబాద్　　4) పట్నా

**47.** విశాఖపట్నం సాగర తీరప్రాంత భద్రత విధుల్లోకి భారతీయ తీరగస్తీ నౌక అతుల్య చేరింది. అయితే ఈ నౌకను నిర్మించిన షిప్‌యార్డ్ ఏది?

1) గోవా　　2) విశాఖ　　3) కోచి　　4) ముంబయి

**48.** రాయలసీమలోని నాలుగు జిల్లాలతోపాటు ప్రకాశం జిల్లాలోని రైతులకు లబ్ధి చేకూర్చేలా అంతర్జాతీయ వ్యవసాయాభివృద్ధి నిధిని ఎన్ని కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది?

1) రూ.949 కోట్లు　　2) రూ.1,049 కోట్లు　　3) రూ.1,149 కోట్లు　　4) రూ.1,249 కోట్లు

**49.** భారతదేశం సహాయంతో ఆఫ్ఘనిస్థాన్ పార్లమెంట్ భవనాన్ని నిర్మిస్తుంది. దీని వ్యయం ఎంత?

1) రూ.610 కోట్లు　　2) రూ.710 కోట్లు　　3) రూ.810 కోట్లు　　4) రూ.910 కోట్లు

**50.** GST కౌన్సిల్ తొలి సమావేశంలో ఈశాన్య రాష్ట్రాలకు చెందిన వ్యాపారులకు GST పరిధి నుంచి మినహాయింపునకు గరిష్ఠ వార్షిక ఆదాయ పరిమితిని ఎంతగా నిర్ణయించారు?

1) రూ.10 లక్షలు　　2) రూ.15 లక్షలు　　3) రూ.20 లక్షలు　　4) రూ.25 లక్షలు

**51.** సమాఖ్యకు సంబంధించి కింది వ్యాఖ్యల్లో సరికానిది ఏది?

1) 'భారతదేశం ఒక అర్థిక సమాఖ్య' – కె.సి. వేర్

2) 'భారతదేశం ఒక సహకార సమాఖ్య' – డి.ఎన్. బెనర్జీ, గ్రాన్‌విల్ ఆస్టిన్

3) 'రాష్ట్రాల హక్కులను, జాతీయ సమైఖ్యతను సమన్వయ పరిచే రాజకీయ సాధనమే సమాఖ్య' – ఎ.వి. డైసీ

4) 'భారత రాజ్యాంగం పరిపూర్ణ సమాఖ్య' – కె.పి. ముఖర్జీ

**52.** కిందివాటిలో భారత రాజ్యాంగంలో లేని సమాఖ్య లక్షణం ఏది?

1) స్వయంప్రతిపత్తి ఉన్న న్యాయవ్యవస్థ　　2) రాజ్యాంగ ఆధిక్యత

3) అధికారాల విభజన　　4) ద్వంద్వ పౌరసత్వం

**53.** భారత రాజ్యాంగంలోని ఏకకేంద్ర లక్షణం ఏది?

1) ఆర్టికల్ – 365 ప్రకారం కేంద్ర రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేయడం

2) ఏకపౌరసత్వం

3) అవశిష్టాధికారాలు కేంద్రానికి చెంది ఉండటం

4) పైవన్నీ సరైనవే

**54.** రెగ్యులేటింగ్ చట్టం – 1773 ప్రకారం 1774లో కలకత్తాలో ఏర్పడిన తొలి సుప్రీంకోర్టులో న్యాయమూర్తులు కానిది -

1) సర్ ఎలిజాఇంఫే, రాబర్ట్స్ ఛాంబర్స్

2) సీజర్ లెమెస్టర్

3) రాబర్ట్ హాచ్

4) జాన్ హైడ్

**55.** భారత్‌లో ఆంగ్లేయులు చేసిన చట్టాలకు సంబంధించి సరికానిది ఏది?

1) సెటిల్‌మెంట్ చట్టం – 1781 ద్వారా బ్రిటిష్ పాలిత ప్రాంతాలను పేర్కొన్నారు.

2) పిట్స్ ఇండియా చట్టం – 1784 ద్వారా వ్యాపార వ్యవహారాల నియంత్రణకు కోర్టు ఆఫ్ డైరెక్టర్స్‌ను, రాజకీయ వ్యవహారాల నిర్వహణకు బోర్డ్ ఆఫ్ కంట్రోల్‌ను ఏర్పరిచారు.

3) చార్టర్ చట్టం – 1791 ద్వారా పోర్ట్ పోలియో విధానాన్ని ప్రవేశపెట్టారు.

4) చార్టర్ చట్టం – 1813 ద్వారా క్రైస్తవ మిషనరీల రాకను భారత్‌లోకి ఆహ్వానించారు.

**56.** భారత రాజ్యాంగంలో ప్రాథమిక విధుల గురించి కిందివాటిలో సరికానిది ఏది?

1) ప్రాథమిక విధులను రాజ్యాంగంలో 4(ఎ) భాగంలో 51(ఎ) నిబంధనలో పొందుపరిచారు.

2) స్వరణ్‌సింగ్ కమిటీ సిఫార్సు మేరకు రష్యా రాజ్యాంగం నుంచి గ్రహించారు.

3) వీటిని 42వ రాజ్యాంగ సవరణ చట్టం – 1976 ద్వారా రాజ్యాంగంలో చేర్చగా ఇవి జనవరి 3, 1977 నుంచి అమల్లోకి వచ్చాయి.

4) ప్రాథమిక విధులకు చట్టబద్ధత, న్యాయబద్ధత ఉంటుంది.

**57.** కింది ప్రాథమిక విధుల్లో సరికానిది ఏది?

1) 51(A)(a) – జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్ని, భారత రాజ్యాంగాన్ని గౌరవించాలి.

2) 51(A)(d) – దేశ రక్షణకు, జాతీయ సేవకు ముందుకు రావాలి.

3) 51(A)(H) – శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలి.

4) 51(A)(K) – 6 ఏళ్ల లోపు బాల బాలికలకు ఉచిత విద్యను అందించాలి.

**58.** ప్రాథమిక విధులపై ప్రముఖ వ్యక్తుల వ్యాఖ్యానాల్లో సరికానిది ఏది?

1) 'ప్రాథమిక విధులు కేవలం నైతిక సలహాల లాంటివి' – డి.కె. బారువా

2) 'హక్కులు, విధులను విడదీస్తే అవి వికలాంగులు' – బర్జెస్

3) 'ప్రాథమిక విధులను రాజ్యాంగంలో పొందుపరచడం అవసరం' – సి.కె. దఫ్తారీ

4) 'ప్రాథమిక విధులు జాతిపై దేశభక్తిని పెంపొందిస్తాయి' – డి.డి. బసు

**59.** ప్రాథమిక విధులకు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

1) ప్రాథమిక విధుల దినోత్సవాన్ని జనవరి 3న నిర్వహిస్తారు.

2) 6 – 14 ఏళ్ల బాలబాలికలందరికీ 1 నుంచి 8వ తరగతి వరకు ఉన్న ప్రాథమిక విద్యను అందించాల్సిన బాధ్యత వారి తల్లిదండ్రులు/ సంరక్షులపై ఉంటుంది.

3) ప్రాథమిక విధులు రాజ్యాంగం అమల్లో వచ్చినప్పటి నుంచి ఉన్నాయి.

4) 11వ ప్రాథమిక విధులు 86వ రాజ్యాంగ సవరణ చట్టం – 2002 ద్వారా 2002, డిసెంబరు 12 నుంచి అమల్లోకి వచ్చాయి.

**60.** ప్రాథమిక విధుల అమలు కోసం చేసిన చట్టాల్లో సరికానిది ఏది?

1) జాతీయ చిహ్నాల గౌరవ చట్టం – 1950 2) వన్యమృగ ప్రాణుల సంరక్షణ చట్టం – 1972

3) అటవీ సంరక్షణా చట్టం – 1980 4) ఉగ్రవాదుల నిరోధక చట్టం – 2002

**61.** గవర్నర్ల నివాసాలైన రాజ్‌భవన్‌లను మధ్యాహ్న భోజనశాలల లాంటివని అభివర్ణించింది ఎవరు?

1) పి.సి. దేశాయ్ 2) సరోజినీ నాయుడు

3) భోగరాజు పట్టాభి సీతారామయ్య 4) హెచ్.వి. కామత్

**62.** కిందివాటిలో గవర్నర్లకు సంబంధించి సరికానిదాన్ని గుర్తించండి.

1) దేశంలో అత్యధిక కాలం గవర్నరుగా వ్యవహరించింది – పి.వి. అలెగ్జాండర్

2) ఆంధ్రప్రదేశ్‌కు తొలి మహిళా గవర్నరు – శారదా ముఖర్జీ

3) గవర్నరు వ్యవస్థ అధ్యయన కమిటీ – భగవాన్ సహాయ్

4) గవర్నరు 10 రోజులకు ఒకసారి రాష్ట్రపాలనకు సంబంధించిన నివేదికను రాష్ట్రపతికి పంపుతారు.

**63.** కిందివాటిలో ఎవరు శాసన సభ్యులు కాకుండానే ముఖ్యమంత్రి పదవిని చేపట్టి తర్వాత జరిగిన ఉపఎన్నికల్లో ఓడిపోయారు?

1) జగదాంబికా పాల్ 2) శిబూసోరెన్

3) టి. నారాయణ్ సింగ్ 4) శిబూసోరెన్, టి. నారాయణ్ సింగ్

**64.** కింది ముఖ్యమంత్రులకు సంబంధించి సరికానిది ఏది?

1) దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రి – దామోదరం సంజీవయ్య

2) ఆంధ్రరాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి – టంగుటూరి ప్రకాశం పంతులు

3) ఏపీలో ఎంఎల్‌సీగా ఉంటూ ముఖ్యమంత్రి అయిన తొలి వ్యక్తి – భవనం వెంకట్రామ్

4) ఆంధ్రరాష్ట్ర చివరి ముఖ్యమంత్రి – బూర్గుల రామకృష్ణారావు

**65.** భారతదేశంలో మహిళా ముఖ్యమంత్రులు – రాష్ట్రాలకు సంబంధించి సరికానిదాన్ని గుర్తించండి.

1) శశికళా కకోద్కర్ – గోవా 2) నందినీ శతపది – ఒడిశా

3) సుష్మాస్వరాజ్ – ఢిల్లీ 4) ఉమాభారతి – ఉత్తర్‌ప్రదేశ్

**66.** బిహార్ జైలులో ఉన్న ఖైదీలను మానవీయ విలువలకు విరుద్ధంగా శిక్షాగది పేరుతో క్రూరంగా పరిగణించడం చట్ట విరుద్ధమని ఏ కేసు సందర్భంగా సుప్రీంకోర్టు పేర్కొంది?

1) సివిల్ లిబర్టీస్ 2) సునీల్ బాత్రా

3) పీపుల్స్ డెమోక్రటిక్ 4) వీణాసేథ్

**67.** భారత రాజ్యాంగాన్ని సవరించే విధానాన్ని తెలిపే ఆర్టికల్ ఏది?

1) 368 2) 108 3) 356 4) 360

**68.** కౌన్సిల్ చట్టం – 1861 ద్వారా 1862లో కలకత్తాలో నెలకొల్పిన మొదటి హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి ఎవరు?

1) బార్నెస్ పీకాక్ 2) విలియం సీమన్స్ 3) రాబర్ట్ సింప్సన్ 4) రుడాల్ఫ్ రే

**69.** భారతదేశ చరిత్రలో మొదటిసారిగా రాజ్యసభలో అభిశంసన తీర్మానం ద్వారా హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న ఏ వ్యక్తిపై అభియోగం ఆమోదించారు?

1) సౌమిత్రా సేన్ 2) పి.డి. దినకరన్ 3) బి.పి. ఝూ 4) టి.కె. మీనన్

www.eenadupratibha.net

**70.** కిందివాటిలో సరికానిదాన్ని గుర్తించండి.

1) వైఎస్ఆర్ ప్రభుత్వం ముస్లింలకు 4% రిజర్వేషన్లు కల్పించడాన్ని ఏపీ హైకోర్టు రద్దు చేసింది.

2) మనదేశంలో హైకోర్టు న్యాయమూర్తిగా పని చేసిన తొలి మహిళ – లీలాసేథ్

3) దేశంలో తొలి మహిళా హైకోర్టు ధర్మాసనాన్ని మీనాకుమారి, రోహిణిలతో ఏపీలో ఏర్పాటు చేశారు.

4) స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 60.5% పెంచడాన్ని ఏపీ హైకోర్టు రద్దు చేసింది.

**71.** ఆంధ్రప్రదేశ్‌లోని 13 మున్సిపల్ కార్పొరేషన్లలో కింది పట్టణం లేదు?

1) తెనాలి 2) కాకినాడ 3) చిత్తూరు 4) ఏలూరు

**72.** పురపాలక సంఘాల ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఎవరు వ్యవహరిస్తారు?

1) రాష్ట్రాల విధాన సభ సభ్యులు 2) శాసన మండలి సభ్యులు

3) పార్లమెంట్ సభ్యులు 4) పైవారందరూ

**73.** కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటోన్మెంట్ వార్డులకు సంబంధించి సరికానిది ఏది?

1) దేశంలోని మొత్తం కంటోన్మెంట్ బోర్డుల సంఖ్య – 62

2) తెలంగాణాలో సికింద్రాబాద్, ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి సమీపంలో కంటోన్మెంట్ బోర్డులు ఉన్నాయి.

3) కంటోన్మెంట్ బోర్డు కార్యనిర్వహణ అధికారిని గవర్నరు నియమిస్తారు.

4) పైవన్నీ

**74.** జిల్లా పరిషత్ అధ్యక్షుడిని ఎలా ఎన్నుకుంటారు?

1) ప్రభుత్వం నామినేట్ చేస్తుంది. 2) జిల్లా పరిషత్ సభ్యులు ఎన్నుకుంటారు.

3) ముఖ్యమంత్రి నియమిస్తారు. 4) జిల్లాలోని ఓటర్లు ఎన్నుకుంటారు.

**75.** పంచాయతీరాజ్ సంస్థల స్థాపన ఏ సూత్రంపై ఆధారపడింది?

1) ప్రజాస్వామిక సోషలిజం 2) ప్రజాస్వామిక కేంద్రీకరణ

3) ప్రజాస్వామిక వికేంద్రీకరణ 4) ప్రజాస్వామిక పద్ధతి

**76.** పార్లమెంటరీ తరహా ప్రభుత్వంలో...?

1) పార్లమెంట్ కార్యనిర్వాహక వర్గానికి బాధ్యత వహిస్తుంది.

2) పార్లమెంట్ న్యాయవ్యవస్థకు బాధ్యత వహిస్తుంది.

3) కార్యనిర్వాహక వర్గం పార్లమెంట్‌కు బాధ్యత వహిస్తుంది.

4) న్యాయవ్యవస్థ పార్లమెంట్‌కు బాధ్యత వహిస్తుంది.

**77.** భారత పార్లమెంట్‌లో ప్రతిపక్ష నాయకుడిగా గుర్తింపు పొందిన మొదటి వ్యక్తి ఎవరు?

1) రామ్ సుభాగ్ సింగ్ 2) నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్)

3) ఎ.కె. గోపాలన్ 4) వై.బి. చవాన్

**78.** రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌ను తొలగించే తీర్మానాన్ని ఎవరు ఆమోదించాలి?

1) ఆ సమయంలో మొత్తం సభ్యుల్లో రెండింట మూడోవంతు మంది ఆమోదించాలి.

2) మొత్తం సభ్యులు సాధారణ మెజారిటీతో ఆమోదించాలి.

3) రాజ్యసభ ప్రతిపాదిస్తే లోక్‌సభ ఆమోదించాలి.

4) ఏదీకాదు.

**79.** భారత రాజకీయ వ్యవస్థను ఎందుకు సమాఖ్యగా పరిగణిస్తారు?

1) ద్వంద్వ పౌరసత్వం
2) ద్వంద్వ న్యాయవ్యవస్థ
3) కేంద్ర రాష్ట్రాల మధ్య అధికారాల విభజన
4) లిఖిత రాజ్యాంగం

**80.** సాధారణ సమయంలో భారత పార్లమెంట్?

1) రాష్ట్రపతి కోరిక మీద రాష్ట్రజాబితాలోని అంశంపై కూడా చట్టం చేయగలదు.
2) మూడింట రెండొంతుల మెజారిటీతో లోక్‌సభ తీర్మానం ద్వారా రాష్ట్రజాబితాలోని ఏ అంశం మీదైనా చట్టం చేయగలదు.
3) మూడింతల రెండొంతుల మెజారిటీతో రాజ్యసభలో తీర్మానం ఆమోదం పొందితే రాష్ట్రజాబితాలోని ఏ అంశంపై అయినా చట్టం చేయగలదు.
4) ఎలాంటి పరిస్థితుల్లోనూ రాష్ట్ర జాబితాలోని అంశంపై చట్టం చేయజాలదు.

**81.** మంత్రి మండలి రాష్ట్రపతికి ఇచ్చిన సలహాను–

1) ఏ న్యాయస్థానంలోనూ ప్రశ్నించకూడదు.
2) ఏ హైకోర్టు అయినా ప్రశ్నించవచ్చు.
3) సుప్రీంకోర్టులో మాత్రమే ప్రశ్నించవచ్చు.
4) పార్లమెంటు ఉభయసభల్లో దేనిలోనైనా ప్రశ్నించవచ్చు.

**82.** రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం రాష్ట్ర శాసనసభకు రాజ్యాంగాన్ని సవరించే ప్రక్రియలో పాల్గొనే అధికారం ఉంది?

1) 368
2) 122
3) 351
4) 356

**83.** రాష్ట్ర శాసనసభ సమావేశం కావడానికి అవసరమైన కోరమ్ ఎంత?

1) మొత్తం సభ్యుల్లో పదోవంతు
2) సభలోని మొత్తం సభ్యుల్లో సగం మంది
3) పదిమంది సభ్యులు లేదా మొత్తం సభ్యుల్లో పదోవంతు
4) ఏదీకాదు

**84.** 'గవర్నరు రాష్ట్రశాసనసభలో అంతర్భాగం' అని తెలియజేసే ప్రకరణ ఏది?

1) 158
2) 168
3) 128
4) 188

**85.** గవర్నరుకు, మంత్రిమండలికి మధ్య సంధానకర్త-

1) స్పీకర్
2) ముఖ్యమంత్రి
3) డిప్యూటీ స్పీకర్
4) విధాన పరిషత్ ఛైర్మన్

**86.** భారత రాజ్యాంగ పరిరక్షణ కర్త?

1) పార్లమెంట్
2) రాష్ట్రపతి
3) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
4) సుప్రీంకోర్టు

**87.** కిందివాటిలో సరైంది? (ప్రస్తుతం)

ఎ) కేంద్ర జాబితా – 100 అంశాలు
బి) రాష్ట్ర జాబితా – 61 అంశాలు
సి) ఉమ్మడి జాబితా – 52 అంశాలు

1) ఎ, బి
2) బి, సి
3) ఎ, బి, సి
4) ఎ, సి

**88.** కిందివాటిలో సరికానిది- (మౌలిక రాజ్యాంగం)

ఎ) కేంద్ర జాబితా – 97
బి) రాష్ట్ర జాబితా – 66
సి) ఉమ్మడి జాబితా – 47
డి) ఏదీకాదు

1) ఎ, బి
2) బి, సి
3) ఎ, బి, సి
4) ఎ, సి

**89.** భారత రాజ్యాంగంలోని ఏ భాగం సంక్షేమ రాజ్య భావనను వ్యక్తపరుస్తుంది?

1) ప్రవేశిక 2) ప్రాథమిక విధులు

3) ప్రాథమిక హక్కులు 4) ఆదేశిక సూత్రాలు

**90.** భారత రాజ్యాంగంలో సమాఖ్య లక్షణం కానిది?

1) రాజ్యాంగ సవరణ 2) గవర్నరు నియామకం

3) న్యాయమూర్తుల నియామకం 4) అన్నీ

**91.** కిందివాటిలో సరికానిదాన్ని గుర్తించండి.

1) PESA అంటే Panchayat Raj Extension to the Scheduled areas Act

2) PESAను కున్వర్ సింగ్ కమిటీ సిఫార్సుల మేరకు ఏర్పాటు చేశారు.

3) PESA 1996, డిసెంబరు, 24 నుంచి అమల్లోకి వచ్చింది.

4) PESAను దిలీప్‌సింగ్ భూరియా కమిటీ సిఫార్సుల మేరకు ఏర్పాటు చేశారు.

**92.** రోష్నీ పథకానికి సంబంధించి సరికానిదాన్ని గుర్తించండి.

1) ఈ పథకాన్ని గ్రామీణాభివృద్ధి శాఖ 2013, జూన్ 7న ప్రారంభించింది.

2) అత్యంత నక్సల్స్ ప్రభావిత 24 జిల్లాల్లో దీన్ని ప్రారంభించారు.

3) ఆంధ్రప్రదేశ్‌లో ఈ పథకం కింద విశాఖపట్నం జిల్లాను ఎంపిక చేశారు.

4) ఈ పథకం మొత్తం నిధులను కేంద్రమే భరిస్తుంది.

**93.** గిరిజన భూముల అన్యాక్రాంత నిరోధక చట్టానికి సంబంధించి సరికానిది ఏది?

1) ఈ చట్టాన్ని ఆంధ్రప్రదేశ్‌లో 1971 నుంచి అమలు చేస్తున్నారు.

2) ఈ చట్టాన్ని ఆంధ్రప్రదేశ్‌లో 1959 నుంచి అమలు చేస్తున్నారు.

3) ఈ చట్టాన్ని $\frac{1}{70}$ చట్టం అంటారు.

4) ఈ చట్టం ప్రకారం గిరిజనేతరులు గిరిజనుల భూములను కొనరాదు.

**94.** కిందివాటిలో అసోంలోని ఆదివాసీ ప్రాంత స్వయంప్రతిపత్తి జిల్లా కానిది-

1) కార్బీ ఆంగ్‌లాంగ్ జిల్లా 2) ఉత్తర కాచార్ హిల్స్ జిల్లా

3) లాయి జిల్లా 4) బోడోలాండ్ జిల్లా

**95.** భారతదేశంలోని ఏ రాష్ట్రానికి రాజ్యాంగంలోని 6వ భాగం వర్తించదు?

1) జమ్మూ కశ్మీర్ 2) ఆంధ్రప్రదేశ్ 3) సిక్కిం 4) కేరళ

**96.** భారత అటార్నీ జనరల్‌కు సంబంధించి సరికాని వాక్యమేది?

1) భారతదేశ మొదటి అటార్నీ జనరల్ హెచ్.జె. ఖానియా

2) భారత ప్రభుత్వ మొదటి న్యాయశాఖాధికారిగా వ్యవహరిస్తారు.

3) పార్లమెంటులోని ఉభయసభలు, సంయుక్త సమావేశాల్లో పాల్గొని ప్రసంగించే హక్కు ఉంటుంది.

4) అటార్నీ జనరల్ పదవీకాలం 6 సంవత్సరాలు లేదా అతడి 65 సంవత్సరాలు వచ్చే వరకు ఏది ముందైతే అది.

**97.** పార్లమెంటు అమలులో లేని సందర్భంలో రాష్ట్రపతి జారీచేసే ఆర్డినెన్స్‌ను పార్లమెంటు తిరిగి సమావేశమయ్యే ఎన్నిరోజుల్లో ప్రవేశపెడతారు?

1) 6 నెలలు 2) 6 రోజులు 3) 6 వారాలు 4) నిర్ణీత సమయం లేదు

**98.** రాజ్యాంగంలోని ఏ అధికరణ సుప్రీంకోర్టుకు తాను ఇచ్చిన తీర్పును లేదా ఉత్తర్వును సమీక్షించే అధికారాన్ని ఇస్తుంది?

1) 137 2) 108 3) 173 4) 352

**99.** హైకోర్టు న్యాయమూర్తుల జీతభత్యాలు దేని నుంచి చెల్లిస్తారు?

1) రాష్ట్ర ఆగంతుక నిధి 2) భారతదేశ ఆగంతుక నిధి

3) భారతదేశ సంఘటిత నిధి 4) రాష్ట్ర సంఘటిత నిధి

**100.** 61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటుహక్కును 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించిన ప్రధానమంత్రి ఎవరు?

1) రాజీవ్ గాంధీ 2) పి.వి. నరసింహారావు

3) ఇందిరా గాంధీ 4) జవహర్‌లాల్ నెహ్రూ

**101.** 12వ పంచవర్ష ప్రణాళిక ఎప్పుడు ప్రారంభమైంది?

1) 2012, ఏప్రిల్ 1 2) 2012, మార్చి 1

3) 2012, ఆగస్టు 6 4) 2013, సెప్టెంబరు 5

**102.** 12వ పంచవర్ష ప్రణాళికలో అంచనా వేసిన మొత్తం పొదుపు రేటు జీడీపీలో ఎంత శాతంగా ఉంది?

1) 37% 2) 45% 3) 34.2% 4) 30.5%

**103.** 12వ పంచవర్ష ప్రణాళికా అంచనా వ్యయం ఎంత?

1) రూ.76,69,807 కోట్లు 2) రూ.85,56,308 కోట్లు

3) రూ.102,26,560 కోట్లు 4) రూ.2,500 కోట్లు

**104.** 11వ ప్రణాళిక సాధించిన వృద్ధిరేటు ఎంత?

1) 7.8% 2) 9% 3) 7.0% 4) 8.5%

**105.** 12వ పంచవర్ష ప్రణాళిక రూపకర్త ఎవరు?

1) అరుణ్ జైట్లీ 2) అరవింద్ పనగారియా

3) మాంటెక్ సింగ్ అహ్లూవాలియా 4) సింధుశ్రీ ఖుల్లార్

**106.** దత్ కమిటీ సిఫార్సుల మేరకు ప్రవేశపెట్టిన పారిశ్రామిక తీర్మానం?

1) పారిశ్రామిక తీర్మానం 1973 2) పారిశ్రామిక తీర్మానం 1977

3) పారిశ్రామిక తీర్మానం 1948 4) పారిశ్రామిక తీర్మానం 1980

**107.** ప్రస్తుతం 'FEMA'ను ఏ చట్టాన్ని మార్చి అమలు చేస్తున్నారు?

1) MRTP 2) FERA 3) ICRA 4) MRTP, FERA

**108.** Memorandum Of Understanding (MOU) ను ఏ కమిటీ సిఫార్సుల మేరకు 1986లో ప్రవేశపెట్టారు?

1) ప్రణబ్ ముఖర్జీ 2) అర్జున్‌సేన్ గుప్తా 3) రంగరాజన్ 4) సేన్

**109.** కిందివాటిలో జాతీయ పెట్టుబడి నిధికి సంబంధించి సరైంది?

1) ప్రభుత్వ సంస్థల వాటా విక్రయం ద్వారా వచ్చినదాన్ని దీనిలో జమచేస్తారు.

2) ఈ నిధిని విద్య, వైద్యం లాంటి వాటి కోసం ఉపయోగిస్తారు.

3) భారత సంఘటిత నిధికి అనుబంధం

4) పైవన్నీ

www.eenadupratibha.net

**110.** పారిశ్రామిక ఉత్పత్తి సూచిక (Index of Industrial Production – IIP) పరిశ్రమకు సంబంధించిన ఏ మూలకాలను కలిగి ఉంటుంది?

ఎ) మైనింగ్ బి) తయారీ సి) విద్యుచ్ఛక్తి డి) వినియోగం

1) బి మాత్రమే 2) ఎ, సి 3) బి, డి 4) ఎ, బి, సి

**111.** ఉపకౌలుదారులు భూమిని ఎవరి నుంచి తీసుకుని కౌలు చేస్తారు?

1) రైతులు 2) శాశ్వత కౌలుదారులు 3) ప్రభుత్వం 4) అందరి నుంచి

**112.** భూగరిష్ఠ పరిమితి చట్టం – 1972 ప్రకారం కిందివాటిలో సరైంది-

ఎ) అయిదుగురు సభ్యులున్న కుటుంబం ఒక యూనిట్.

బి) కుటుంబానికి రెండు పంటలు పండే భూమి 18 ఎకరాలు ఉండాలి.

సి) ఒక పంట పండే భూమి 27 ఎకరాలు ఉండొచ్చు.

డి) మెట్ట భూములు 54 ఎకరాలకు మించరాదు.

1) బి, సి 2) బి, సి, డి 3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

**113.** భూగరిష్ఠ పరిమితి చట్టం – 1972 ప్రకారం ఎంత భూమిని మిగులు భూమిగా ప్రకటించారు?

1) 23 లక్షల ఎకరాలు 2) 74 లక్షల ఎకరాలు

3) 15 లక్షల ఎకరాలు 4) 40 లక్షల ఎకరాలు

**114.** 1972 భూగరిష్ఠ పరిమితి చట్టం ప్రకారం ఏ పంటలకు భూ గరిష్ఠ పరిధి వర్తించదు?

1) కాఫీ 2) టీ 3) రబ్బరు 4) అన్నీ

**115.** సహకార వ్యవసాయం ముఖ్య ఉద్దేశం-

1) అందరి కోసం తాను, తన కోసం అందరూ 2) అందరూ తన కోసం, తాను కొందరి కోసం

3) అందరూ కొందరి కోసం, కొందరు అందరి కోసం 4) వ్యక్తి శ్రేయస్సు ప్రధానం

**116.** ప్రపంచీకరణ వల్ల ఎక్కువగా లాభపడే దేశాలు ఏవి?

1) అభివృద్ధి చెందిన దేశాలు 2) అభివృద్ధి చెందుతున్న దేశాలు

3) వెనుకబడిన దేశాలు 4) మధ్యస్థంగా అభివృద్ధి చెందిన దేశాలు

**117.** WTO ఎప్పుడు ఆవిర్భవించింది?

1) 1995, జనవరి 1 2) 1994, ఏప్రిల్ 1

3) 1991, డిసెంబరు 5 4) 1947, అక్టోబరు 30

**118.** ప్రపంచీకరణ వల్ల జరిగే సత్ఫలితం ఏమిటి?

ఎ) వనరుల అభిలషణీయ వినియోగం బి) విదేశీ సహాయం లభ్యత

సి) తక్కువ ధరకు వస్తు లభ్యత డి) జీవన ప్రమాణస్థాయి పెరగడం

1) సి 2) బి, సి 3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

**119.** 'Hawala' అంటే ఏమిటి?

1) విషయానికి సంబంధించి పూర్తి వివరాలు 2) చట్టవిరుద్ధమైన విదేశీ మారకం

3) చట్టవిరుద్ధమైన షేర్ల వ్యాపారం 4) పన్నులు ఎగరవేయడం

**120.** GATT ని విస్తరించండి.

1) General Agreement on Trade and Tariffs

2) General Agreement on Trade and Treaty

3) General Agreement on Tariffs and Trade

4) ఏదీకాదు

**121.** ప్రత్యేక పోషకత్వ కార్యక్రమం (1970) ముఖ్య ఉద్దేశం ఏమిటి?

1) గర్భిణులకు, పాలిచ్చే తల్లులకు పోషకాహారం అందించడం

2) ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు ఉచిత భోజనం ఇవ్వడం

3) బీపీఎల్ వారికి ఉచితంగా ఆహార ధాన్యాలు అందించడం

4) పైవన్నీ

**122.** భారతదేశంలో మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం?

1) పశ్చిమ్ బంగా 2) మధ్యప్రదేశ్ 3) తమిళనాడు 4) కేరళ

**123.** ప్రస్తుతం భారతదేశంలో అమలవుతున్న ప్రజాపంపిణీ వ్యవస్థ ఏ కోవకు చెందుతుంది?

1) అనియత రేషనింగ్ 2) చట్టబద్ధ రేషనింగ్

3) అనియత, చట్టబద్ధ రేషనింగ్‌లు 4) ఏదీకాదు

**124.** భారతదేశంలో కింది ఏ సంవత్సరం మొత్తం ఆహారధాన్యాల ఉత్పత్తి అభిలషణీయ స్థాయిలో ఉంది?

1) 2011 – 12 2) 2012 – 13

3) 2013 – 14 4) 2014 – 15

**125.** అంత్యోదయ పథకం ముఖ్య ఉద్దేశం?

1) పట్టణ పేదరిక నిర్మూలన

2) షెడ్యూల్డ్ తెగల జీవన ప్రమాణం పెంచడం

3) మైనార్టీల స్థితిగతులను మెరుగుపరచడం

4) పేదవారిలో అత్యంత పేదలకు సహాయం చేయడం

**126.** భారత ప్రభుత్వం కనీస మద్దతు ధరలను ఎన్ని సంవత్సరాలకు ఒకసారి ప్రకటిస్తుంది?

1) 2 2) 1 3) 5 4) 3

**127.** FPO గుర్తు వేటికి కేటాయిస్తారు?

1) ఆహార ధాన్యాలు 2) నాణ్యమైన నూనెగింజలు

3) ప్రాసెసింగ్ చేసిన పండ్ల ఉత్పత్తులు 4) అన్నీ

**128.** ప్రస్తుతం భారత ప్రభుత్వం ఎన్నిరకాల పంటలకు కనీస మద్దతు ధరలు ప్రకటిస్తుంది?

1) 23 2) 8 3) 17 4) 12

**129.** ప్రభుత్వం ప్రస్తుతం వరికి మద్దతు ధరను గతంతో పోల్చుకుంటే ఏ విధంగా ప్రకటించింది?

1) స్థిరంగా ఉంచింది 2) పెంచింది

3) తగ్గించింది 4) మిగతా పంటల కంటే ఎక్కువగా పెంచింది

**130.** TRIFEO అంటే ఏమిటి?

1) Tribal Co-operative marketing development Federation of India

2) Tribunal Federation of India

3) Total Rice Import Federation

4) Tribunal Co-operative Federation of India

**131.** ఆదాయ అసమానతలు ఏ ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్నాయి?

1) పట్టణ 2) గ్రామీణ

3) పట్టణ, గ్రామీణ ప్రాంతాలు 4) ఏదీకాదు

**132.** భారతదేశంలో సరళీకృత ఆర్థిక విధానాల వల్ల ఆర్థిక అసమానతలు ఏ విధంగా ఉన్నాయి?

1) పెరిగాయి 2) తగ్గాయి 3) స్థిరం 4) చెప్పలేం

**133.** కింది ఏ పంచవర్ష ప్రణాళికలో వృద్ధిరేటు నిర్ణీత లక్ష్యాన్ని అధిగమించింది?

1) 1వ 2) 5వ 3) 6వ 4) 8వ

**134.** భారతదేశంలో 1950 దశకంలో ఎస్.హెచ్. లిదాల్, ఆచరణాత్మక ఆర్థిక పరిశోధనా జాతీయ సంస్థ ప్రకారం 10 శాతం కుటుంబాలు ఎంత శాతం జాతీయ ఆదాయం పొందుతున్నాయి?

1) 70% 2) 60% 3) 58% 4) 35%

**135.** ఎంఆర్‌టీపీ చట్టం దేని నియంత్రణకు ఉపయోగపడుతుంది?

1) ద్రవ్యోల్బణం 2) ఆర్థిక కేంద్రీకరణ

3) నల్లధనం 4) అన్నీ

**136.** శ్రమసాంద్ర ఉత్పత్తి పద్ధతుల్లో లోపాలు ఏవి?

1) మూలధన సంచయనం ఉండదు

2) హెచ్చు ఉత్పత్తి వ్యయం

3) నైపుణ్యం పెరగడానికి అవకాశం లేదు

4) అన్నీ

**137.** రోస్టోవ్ ప్రకారం ఆర్థికాభివృద్ధి దశ అయిన సంప్రదాయక సమాజానికి సంబంధించి సరైంది-

1) మూలధన సాంద్రత పద్ధతులు వినియోగం అధికం

2) వ్యవసాయంపై ఎక్కువ ఆర్థిక వ్యవస్థ ఆధారపడుతుంది

3) ఆధునిక సాంకేతికత అందుబాటులో ఉంటుంది

4) పైవన్నీ

**138.** జనాభా పరిణామ సిద్ధాంతానికి సంబంధించి 'జనాభా విస్ఫోటం'గా ఏ దశను పేర్కొంటారు?

1) 1వ 2) 2వ 3) 3వ 4) 5వ

**139.** భారతదేశంలో కింది ఏ దశాబ్దంలో జనాభా పెరుగుదల 21.5% ఎక్కువగా నమోదైంది?

1) 1921 – 31 2) 1931 – 41 3) 1941 – 51 4) 1951 – 61

**140.** భారతదేశంలో 2000 సంవత్సరం జనాభా విధానం ద్వారా ఏ సంవత్సరం నాటికి సంతాన ఉత్పత్తి రేటును 2.1కి తగ్గించాలని నిర్ణయించారు?

1) 2019 2) 2010 3) 2030 4) 2045

**141.** "The Making of the English Working Class" పుస్తక రచయిత-

1) ఇ.పి. థామ్సన్
2) గోపాల్‌రావు దేశ్‌ముఖ్
3) డబ్ల్యూ.బి. బాగ్లే
4) వాట్సన్

**142.** కిందివాటిలో ఏ పరిశ్రమలో కార్మికులు అధికంగా ఉంటారు?

1) ఇనుము – ఉక్కు 2) మోటారు 3) జౌళి 4) నౌకాయానం

**143.** కిందివాటిలో జీవన్ ప్రమాణ్‌కు సంబంధించి సరికానిది?

1) యువకుల జీవ ప్రమాణాన్ని పెంచడం కోసం ఏర్పాటు చేశారు
2) దీన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైజాగ్‌లో ప్రారంభించారు
3) దీన్ని ప్రధాని నరేంద్రమోదీ 2014, నవంబరు 10న ప్రారంభించారు.
4) యువకుల జీవ ప్రమాణాన్ని పెంచడం కోసం దీన్ని ఏర్పాటు చేశారు, దీన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైజాగ్‌లో ప్రారంభించారు

**144.** యువతలో నైపుణ్య అభివృద్ధికి కేంద్రం ప్రారంభించిన పథకం-

1) స్కిల్ ఇండియా, మేకిన్ ఇండియా
2) జాతీయ సామాజిక సహాయ పథకం
3) శ్రేయసువిధ పోర్టల్
4) స్వావలంబన్

**145.** PMJJBY (Pradhan Mantri Jeevan Jyothi Bima Yojana) పథకం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

1) 2015, జూన్ 1
2) 2015, జులై 1
3) 2016, జూన్ 1
4) 2016, జులై 1

**146.** పేదరిక నిర్మూలన ప్రధాన లక్ష్యంగా ఉన్న పంచవర్ష ప్రణాళిక-

1) 1వ 2) 2వ 3) 3వ 4) 4వ

**147.** నిరుద్యోగ నిర్మూలన అనేది ఏ ప్రణాళిక లక్ష్యం?

1) 5వ 2) 4వ 3) 7వ 4) 6వ

**148.** వ్యవసాయ రంగంలో హరిత విప్లవాన్ని ఏ ప్రణాళికా కాలంలో ప్రవేశపెట్టారు?

1) ప్రణాళికా విరామం 2) 3వ 3) 4వ 4) 5వ

**149.** ఏ ప్రణాళికలు లక్ష్యాన్ని మించి వృద్ధిరేటును సాధించాయి?

1) 1, 5, 6, 7, 8 2) 1, 4, 6, 9 3) 1, 6, 4, 11 4) 1, 2, 6, 10

**150.** ఏ ప్రణాళికా కాలం నుంచి క్రమంగా ప్రణాళికలకు విదేశీ సహాయం తగ్గించారు?

1) 3వ 2) 6వ 3) 4వ 4) 5వ

## సమాధానాలు

1-3; 2-4; 3-3; 4-4; 5-1; 6-1; 7-3; 8-2; 9-3; 10-2; 11-1; 12-1; 13-1; 14-3; 15-4; 16-1; 17-4; 18-4; 19-3; 20-1; 21-1; 22-4; 23-1; 24-4; 25-4; 26-1; 27-2; 28-3; 29-1; 30-3; 31-3; 32-3; 33-4; 34-3; 35-2; 36-2; 37-3; 38-4; 39-3; 40-1; 41-3; 42-3; 43-4; 44-3; 45-3; 46-1; 47-3; 48-3; 49-2; 50-1; 51-4; 52-4; 53-4; 54-3; 55-3; 56-4; 57-4; 58-4; 59-3; 60-4; 61-3; 62-4; 63-4; 64-4; 65-4; 66-2; 67-1; 68-1; 69-1; 70-2; 71-1; 72-4; 73-4; 74-2; 75-3; 76-3; 77-4; 78-2; 79-3; 80-3; 81-1; 82-1; 83-3; 84-2; 85-2; 86-4; 87-4; 88-3; 89-4; 90-4; 91-4; 92-4; 93-1; 94-3; 95-1; 96-1; 97-3; 98-1; 99-4; 100-1; 101-1; 102-3; 103-1; 104-1; 105-3; 106-1; 107-2; 108-2; 109-4; 110-4; 111-2; 112-4; 113-1; 114-4; 115-1; 116-1; 117-1; 118-4; 119-2; 120-3; 121-1; 122-3; 123-1; 124-3; 125-4; 126-2; 127-3; 128-1; 129-2; 130-1; 131-2; 132-1; 133-1; 134-4; 135-2; 136-4; 137-2; 138-2; 139-4; 140-2; 141-1; 142-3; 143-4; 144-1; 145-3; 146-4; 147-4; 148-1; 149-1; 150-3.

**(ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని తిరుపతిలోని శ్రీ ప్రజ్ఞా అకాడెమీకి చెందిన నిపుణులు రూపొందించారు.)**

www.eenadupratibha.net
www.eenadupratibha.net